మీరు మొన్న రాసిన ఉత్తరం అందింది. నేను క్షేమం। అక్కడ అంతా కులాసా అని తలుస్తాను, ఉదయం డాక్టర్ దగ్గర చెకప్‌కి వెళ్ళాను మందులు రాసిచ్చారు। నాకు యిక్కడ బాగా బోర్‌గా వుంది. జవాబు రాయండి।

ప్రియబాంధవి

అయిదు నిమిషాల తర్వాత కన్నీళ్ళతో ఇంద్రనీల్‌కి వివరించింది ప్రియబాంధవి తల్లి।

"మోసపోయింది నాయనా, ఆ జేమ్స్ వల్ల గర్భవతయింది. నాలుగో నెలదాటాక కాని మాకు చెప్పలేదు. అబార్షన్ చేస్తే అసలుకే మోసం అన్నారు డాక్టర్లు. కాని ఎమ్మే దాక వైజాగులో వుంచి చదివించాం చుట్టుపక్కలవారికి, బంధువులకి ఏ కారణం చెప్పాలో తెలియక మాయమయిందని అబద్ధం చెప్పాం. మీకు రిపోర్టు ఇచ్చి అందర్నీ నమ్మించాం. దయచేసి మా గుట్టు రట్టు చేయకు నాయనా?"

డిటెక్టివ్ ఇనస్పెక్టర్ ఇంద్రనీల్ మౌనంగా బయటకు నడిచాడు.

# తియ్యని చేను

జీవితంలో ఎంతో జాగ్రత్తగా ప్లాన్ చేసుకున్నా కొన్ని కొన్ని ప్లాన్స్‌కి వ్యతిరేకంగా జరుగుతాయి. కాని ఎలాంటి పథకం లేకుండా కొన్ని కొన్ని అకస్మాత్తుగా జరిగి పోతాయి.

కామేష్‌కి అనుకోకుండా ఆఫీస్‌టూర్ తగిలింది. ప్యూన్‌ని స్టేషన్‌కి పంపిస్తే వెంటనే మద్రాస్‌కి ఫస్టు క్లాస్ టికెట్ దొరికింది.

రిజర్వేషన్‌తోసహా టికెట్ మీద తను కాజీపేటలో ఎక్కుతాడని ప్ల్యాన్ రాయించి తెచ్చాడు.

కామేష్ ముందురోజు హన్మకొండలోని తన అన్నయ్య ఇంటికెళ్ళి ఆదివారం సాయంత్రందాకా అన్న కుటుంబంతో గడిపాడు. రాత్రి మద్రాస్ వెళ్ళే రైలు కాజీపేటకి చేరుకోడానికి పదినిమిషాల ముందు వచ్చాడు.

కామేష్ తన బెర్త్ చూసుకున్నాక అనుమానం వచ్చింది. అది నిజంగా తనకే అలాట్ చేయబడిందా అని మరోసారి కంపార్ట్‌మెంట్ తలుపు దగ్గర అతికించి వున్న ఛార్టులో తనపేరు టికెట్ నంబర్ చూసుకున్నాడు

హుర్రే!

అది తన బెర్తే

ఈ పొరపాటు ఎలా జరిగింది?

కామేష్‌కి కూపేలోని బర్త్ అలాట్ చేయబడింది. కూపేలో రెండే బర్త్‌ లుంటాయి. సాధారణంగా అది భార్యాభర్తలకో లేదా ఇద్దరు వంటరి ఆడవాళ్ళకో అలాట్ చేసుంటారు అపరిచితులయిన ఓ ఆడకి ఓ మొగకి ఒకే కూపేలో బెర్త్‌లు ఇవ్వటం పొరపాటే.

తన సామానుని పైబెర్త్ మీద సర్దుకున్నాడు కామేష్, ఆ యువతిని ఓరకంట గమనించాడు.

ముప్పైనాలుగు లేదా అయిదు వుంటుంది, ప్రౌఢ, నలుపు లావు అయినా ఎంతో బావుంది సెక్స్ అప్పీల్ ఎక్కువ అనుకున్నాడు కామేష్.

రైలు బయల దేరింది. కామేష్ సూట్‌కేసు తెరచి పైజామా తీసుకుని బాత్‌రూంలోకి వెళ్ళి బట్టలు మార్చుకుని మళ్ళీ కేబిన్‌లోకి వచ్చాడు.

కిటికి ప్రక్కనే కూర్చుని వుంది ఆమె. తెలుగు వారపత్రిక తిరగేసుంది. ఆమెకుదూరంగా కూర్చున్నాడు కామేష్. తను కొత్త మొగాడు అయినా ఆమెకోచ్‌కండక్టర్‌ని పిలిచి అభ్యంతరం చెప్పలేదు.

కామేష్‌కి తనమీద తనకే కోపం, జాలివేసింది. ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందనుకుంటే తనా చీకటి ఇంట్లోకి వెళ్ళేవాడుకాదు. ఫలితంగా నేరియాకి నాలుగు రోజులనించి ట్రీట్‌మెంట్ తీసుకున్నాడు. ఇప్పుడు ఆమెని తాకలేడు మానవతాదృష్టా అయినా,

రైలు మెహబూబ్‌నగర్ చేరబోతుండగా ఆమె కామేష్‌తో చెప్పింది.

"ఇంక పడుకుందామా? నిద్రొస్తుంది"

ఆమె అలవోకగా చూడటం, నవ్వటం పళ్ళు విరుచుకోవటం కను రెప్పలు టపటప ఆడించటం.... నోటితో భాషతో చెప్పని అనేక విష యాలు కామేష్‌కి తెలియచేసింది.

వద్దు తప్పు అన్యాయం

మనసు ఆక్రోశిస్తున్నా కామేష్ శరీరంలోని నరాలు అతని అదుపు తప్పాయి. తెల్లవారు జామున నెల్లూరులో ఆమె దిగేదాకా కామేష్ తన పై బెర్త్‌ని వుపయోగించనేలేదు.

ఆమె తన పేరు చెప్పలేదు చిరునామా ఇవ్వలేదు. అసలు మళ్ళీ మాట్లాడనేలేదు ఎంతో మౌనంగా వుంది రైలు దిగేదాకా.

కామేష్‌కి మద్రాస్‌లో వున్న నాలుగురోజులూ ఎంతో బాధేసింది. సంసారపక్షపు స్త్రీలా కనిపించిన ఆమెకి తనలోని గుప్త రోగం అంటుకుని వుంటుంది. ఆమె ద్వారా ఆమె భర్తకికూడా. ఆ సంసారంలో కల్లోలం చెలరేగితే వాళ్ళు విడిపోతే అందుకు తనే బాధ్యుడు ఛీ.ఛీ.

కామేష్ అట్టేరోజులు పశ్చాత్తాప పడాల్సిన అవసరంలేకపోయింది. ఆమెని కలిసిన ఎనిమిదోరోజు వుదయం కామేష్‌కి తెలిసిందా విషయం. డాక్టర్ పరీక్షించి కామేష్ అనుమానాన్ని రూఢీ చేసాడు.

"మీకు సిఫిలిస్ కూడా అంటుకుంది."

కామేష్ కళ్ళముందు ఆ నెల్లూరు అమ్మాయి రూపం వెంటనే మెదిలింది